
కోటబొమ్మాళి : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


శ్రీకాకుళం: కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

సందడిగా..

- ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం
- ఆకట్టుకున్న క్రీడాపోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు



ప్రభుత్వ పాఠశాలల్లో పండగ వాతావరణం కనిపించింది. పాఠశాలలు బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, తల్లిదండ్రుల ఆటల పోటీలు.. రాజకీయ నాయకులు, అధికారుల ప్రసంగాలు, సహపంక్తి భోజనాలతో అంతటా సందడి నెలకొంది. ఈ ఆత్మీయ సమావేశాల్లో పూర్వ విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. పాఠశాలల్లో వసతులు, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చించారు.



శ్రీకాకుళంలో ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శనలు



విద్యావిధానంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

- విద్యావ్యవస్థను వైసీపీ భ్రష్టు పట్టించింది
- ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు
- మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): 'విద్యా విధానంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల మాదిరి.. ఇంటి వద్ద తల్లిదండ్రులకు కూడా అంతే బాధ్యత ఉండాల'ని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యకార, పాడి పరిశ్రమ శాఖామంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ పాలనలో గాడితప్పిన విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయుల విరాళాలతో కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయడం గర్వకారణమని కొనియాడారు. 'వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనలో విద్యావ్యవస్థ దెబ్బతింది. 'నాడు-నేడు' పేరిట పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టినా.. పనులు అసంపూర్తిగానే సాగాయి. విలీనం పేరిట గత ఐదేళ్లలో అనేక పాఠశాలలు మూతబడ్డాయి. వైసీపీ.. ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ వేయలేదు. ఈ నేపథ్యంలో విద్యావ్యవస్థపై సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. డీఎస్సీ ద్వారా 16వేల పోస్టుల నియామకాలకు చర్యలు చేపడుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు తరచూ సమావేశమై.. విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తారు. ఐఏఎస్ అధికారి రేణంకి గోవిందరావు, మాజీ డీజీపీ హెచ్‌జే దొర వంటివారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే. అటువంటి వారి స్ఫూర్తితో విద్యార్థులు చదువులో రాణించాలి. ఎన్‌ఆర్‌ఐల భాగస్వామ్యంతో పాఠశాలలు, రహదారులు బాగుచేయనున్నాం. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామ'ని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

చదువే.. ఆస్తి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. 'నాకు చిన్నప్పటి నుంచీ నా ఆస్తి చదువే. అయినా ఇప్పటి మా పిల్లలు టెక్నాలజీతో నేనే సరిపోన'ని చమత్కరించారు. పిల్లల నడవడిక, ఆహారం పద్ధతులు, తల్లిదండ్రులు పరిశీలించాలని సూచించారు. జిల్లాలోని 2,746 ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మంత్రి, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, టీడీపీ నేతలు కింజరాపు హరివరప్రసాద్, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, వెలమల విజయలక్ష్మి, పాల్గొన్నారు.


పాతపట్నం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


ఆమదాలవలస: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్


కాశీబుగ్గ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష


రణస్థలం: విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

సైనిక శిక్షకుడి అరెస్టు

- ఏడు రోజుల రిమాండ్: డీఎస్పీ సీహెచ్ వివేకానంద


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వివేకానంద

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆర్మీలో చేరేందుకుగానూ యువతకు శిక్షణ పేరిట.. వారిపై దాడికి పాల్పడిన ఆర్మీకాలింగ్ సంస్థ నిర్వాహకుడు, శిక్షకుడు బీవీ రమణపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు. శనివారం శ్రీకాకుళంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ వివేకానంద మాట్లాడారు. 'శ్రీకాకుళం మిల్లు జంక్షన్ సమీపంలో ఉన్న ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్న ఓ విద్యార్థిని.. ఆ సంస్థ నిర్వాహకుడు బి.వి.రమణ ఏడాది కిందట అతి క్రూరంగా చితకబాదాడు. ఆ దృశ్యాలు ప్రస్తుతం వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై సీఐ కె.పైడపునాయుడు, వన్‌టౌన్ ఎస్ఐ ఎం.హరికృష్ణతో విచారణ చేపట్టాం. ఇచ్ఛాపురానికి చెందిన ఓ విద్యార్థి తప్పు చేశాడన్న కోపంతో.. అతడిపై కంప్యూటర్ వైర్‌తో దాడి చేసినట్లు గుర్తించాం. ఆ విద్యార్థి తన తండ్రి సమక్షంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన సంస్థ నిర్వాహకుడు బి.వి.రమణను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచాం. బెంచ్ కోర్టు న్యాయమూర్తి ఏడు రోజులపాటు రిమాండ్ విధించారు. దీంతో రమణను జైలుకి తరలించామ'ని డీఎస్పీ వివేకానంద తెలిపారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థలో చదువుతున్న విద్యార్థులు.. వేరే కళాశాల గుర్తింపుపై చదువుతున్నారన్నారు. ఇంతకాలం గుర్తింపు లేకుండానే సంస్థను రమణ నడిపినట్లు విచారణలో గుర్తించామని తెలిపారు. దీనిపై డీఈవోకి లేఖ రాసామన్నారు. అలాగే ఆర్మీ లోగోలు కూడా వినియోగించడంపై ఆరా తీయాలని సంబంధిత ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టినా, లేదా ఇతర కారణాల వల్ల ఎవరైనా నష్టపోయిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో శ్రీకాకుళం సీఐ పైడపునాయుడు, వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

పలాస కేంద్రంగా గంజాయి రవాణా

- వారం రోజుల వ్యవధిలో 200 కిలోలు లభ్యం
- మరింత నిఘా పెట్టిన పోలీసులు

పలాస, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి)


కాశీబుగ్గ పోలీసులకు పట్టుబడిన గంజాయి (ఫైల్)

- పదేళ్ల కిందట పలాస రైల్వేస్టేషన్ వద్ద ఓ ఆర్పీఎఫ్ ఎస్ఐ స్థాయి అధికారే గంజాయిని ఏకంగా తన కార్యాలయంలోనే ప్యాకెట్లుగా తయారు చేశారు. రైలుమార్గం ద్వారా వాటిని హైదరాబాద్, బెంగుళూరు తరలించి పోలీసులకు పట్టుబడ్డారు. ఆయన కార్యాలయం నుంచి 200 కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
- ఇటీవల జాతీయరహదారి లక్ష్మీపురం టోల్‌గేటు వద్ద ఒడిశా నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకును కాశీబుగ్గ పోలీసులు సోదాలు చేశారు. ట్యాంకులో పెట్రోల్‌కు బదులు టన్నున్నరకు పైగా గంజాయి ఉండడంతో నివ్వెరపోయారు. అంతకుముందు ఇదే టోల్‌గేటు వద్ద ఓ వ్యాన్ కింది భాగంలో కంటైనర్ ఏర్పాటు చేసి.. 200 కిలోలకుపైగా తరలిస్తున్న గంజాయి రవాణా గుట్టు రట్టయింది.
- పలాస కేంద్రంగా ఈ ఏడాది ఫిబ్రవరి 6 నుంచి ఇప్పటివరకూ(డిసెంబరు 6) మొత్తం ఏడు కేసులకు సంబంధించి 400 కిలోలకుపైగా గంజాయి స్వాధీనం చేసుకొని 18మందిని అరెస్టు చేశారు. వారిని విశాఖ కేంద్రకారాగానికి పంపించారు.
- తాజాగా శుక్రవారం పలాస రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధి సోంపేట రోడ్డులో 118 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉండగా వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

..ఇలా పలాస కేంద్రంగా గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే 200 కిలోలకుపైగా గంజాయి పట్టుబడింది. అనుమానంతో వాహనాలు, బ్యాగులు తనిఖీ చేస్తే చాలు.. అందులో గంజాయి ఉంటుందనే నమ్మకం పోలీసుల్లో ఏర్పడింది. అయితే గంజాయితో పట్టుబడిన వారంతా కేవలం రోజువారి కూలీలు, బ్రోకర్లు మాత్రమే. దాన్ని పండించేవారు కానీ, విక్రయదారులు కానీ పోలీసులకు పట్టుబడకపోవడం గమనార్హం. గంజాయి ఎక్కువగా ఆంధ్రా-ఒడిశా బోర్డరు మల్కన్‌గిరి, ఆర్.ఉదయగిరి, మోహన, గజపతి బ్లాకుల్లో ఉన్న మారుమూల కొండలు, అటవీ ప్రాంతాల్లో విరివిగా పండిస్తున్నారు. గిరిజనులను పావులుగా వినియోగించుకొని ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకూ బయానా ఇచ్చి గంజాయి పండిస్తున్నారు. పంట సిద్ధమైన తర్వాత రైతుల నుంచి బ్రోకర్లు ఒడిశా బోర్డరు వరకూ తీసుకువచ్చి.. అక్కడ నుంచి కూలీలు, చిన్నచిన్న బ్రోకర్లకు అప్పగిస్తారు. నిఘా లేకపోతే రైలుమార్గం, నిఘా ఎక్కువయితే రోడ్డు మార్గం గుండా గంజాయిని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ముంబాయి ప్రాంతాలకు తరలిస్తుంటారు. పది కిలోలకు ఒక్కో కూలీకి రూ.5వేల నుంచి రూ.10వేలు వరకూ ఇస్తుంటారని పట్టుబడిన కూలీలు చెబుతున్నారు. అయితే తమకు ఒరిజినల్ వ్యాపారి ఎవరనేది తెలియదని, కనీసం వారి ఫోన్ నెంబర్లు కూడా అందుబాటులో ఉండవని పేర్కొంటున్నారు. వ్యక్తులు వేసుకున్న దుస్తుల రంగులు, వారి ఎత్తు ఆధారంగా బ్రోకర్లు చెబితే.. ఆ ఆనవాళ్ల ప్రకారం సరకులు అందిస్తామని తెలిపారు.

- రాష్ట్ర ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతోంది. నిత్యం నిఘాతోపాటు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి రవాణా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. కాగా.. గంజాయి రవాణా వెనుక గూఢాచార్యం దాగి ఉంటుంది. కిలో రూ.3వేలకు కొనుగోలు చేసిన గంజాయి రవాణా పూర్తయిన తరువాత రూ.30వేల నుంచి రూ.50వేలు వరకు ధర పలుకుతుంటుంది. తక్కువ రిస్క్‌తో అధిక లాభాలు రావడంతో గంజాయినే వ్యాపారవస్తువుగా ఎంచుకున్నారన్నది స్పష్టమవుతోంది. ఒడిశాలో పండించిన గంజాయిని దేశవ్యాప్తంగా రవాణా చేస్తున్న వేళ పోలీసులు మరింత నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. కేవలం మన జిల్లానుంచే కాకుండా విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, పాడేరు మన్యం ప్రాంతాల నుంచి కూడా ఒడిశా బోర్డరు నుంచి రవాణా జరుగుతున్న వ్యవహారంపై పూర్తిస్థాయి పర్యవేక్షణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్..



గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశాం. ముఖ్యంగా ఒడిశా సరిహద్దులో నిఘా పెట్టాం. గంజాయి ఆ ప్రాంతం నుంచి రాకుండా గట్టి చర్యలతో పాటు నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటు నాటుసారా, బెల్టుషాపులపై దాడులు చేసి కేసులు పెట్టడానికి కూడా వెనుకాడేది లేదు.

-డీఎస్పీ వి.వెంకటఅప్పారావు

డ్రోన్లతో సాగు..

- జిల్లాకు 127 అవసరమని అధికారుల ప్రతిపాదనలు
- నమో డ్రోన్ దీదీ పథకం కింద సబ్సిడీపై పంపిణీకి చర్యలు

టెక్కలి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పెట్టుబడులు తగ్గించి.. వ్యవసాయం లాభసాటిగా మార్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందజేయాలని నిర్ణయించాయి. నూతన సాగు విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. అందులో భాగంగా పంటలను వివిధ రకాల తెగుళ్ల నుంచి కాపాడుకునేందుకు, కొన్ని రకాల నానో ఎరువులు పొలాలకు అందించేందుకు, పొలంలో ఎద విత్తనాలు వేసేందుకు అవసరమయ్యే డ్రోన్ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చాయి. నమో డ్రోన్ దీదీ పథకం కింద సబ్సిడీపై డ్రోన్లు అందజేయనున్నాయి. ఈ మేరకు జిల్లాలో 1,54,930 హెక్టార్లకు సంబంధించి 127 డ్రోన్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వ్యవసాయం సులభతరంతోపాటు కూలీల భారం తగ్గించేందుకు ఈ డ్రోన్ల వ్యవస్థ పనిచేస్తుంది. ఐదు ఎకరాల యూనిట్ పంట సాగుకు కేవలం 20నిమిషాల్లో పురుగు మందులు, నానో ఎరువులు పిచికారీ చేయడంతో పాటు విత్తనాలు కూడా డ్రోన్లు జల్లుతాయి. కొన్ని సందర్భాల్లో రైతులకు సకాలంలో ఎరువులు దొరక్కపోవడం, రవాణా తదితర సమస్యలు వచ్చినప్పుడు కూడా నానో ఎరువులు డ్రోన్లతో పిచికారీ చేయొచ్చు.

- వెయ్యి నుంచి 1,200 హెక్టార్లు ఒక క్లస్టర్‌గా గుర్తించి అందుకు అవసరమయ్యే రీతిలో డ్రోన్ సహకారం అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే సోంపేట సబ్‌డివిజన్ పరిధిలో 11,306 హెక్టార్లకు పది డ్రోన్లు, పలాస సబ్‌డివిజన్ పరిధిలో 18,856 హెక్టార్లకు 15 డ్రోన్లు, టెక్కలి సబ్‌డివిజన్ పరిధిలో 34,004 హెక్టార్లకు 28 డ్రోన్లు అవసరమని గుర్తించారు. నరసన్నపేట సబ్‌డివిజన్‌లో 28,532 హెక్టార్లకు 24 డ్రోన్లు, శ్రీకాకుళం సబ్‌డివిజన్‌లో 19,862 హెక్టార్లకు 16డ్రోన్లు, రణస్థలం సబ్‌డివిజన్‌లో 20,032 హెక్టార్లకు 16డ్రోన్లు, కొత్తూరు సబ్‌డివిజన్‌లో 22,3338 హెక్టార్లకు 18 డ్రోన్లు అవసరమని ప్రతిపాదనలు చేశారు. ఈ డ్రోన్ రూ.6లక్షల నుంచి రూ.8లక్షల వరకు ఉండగా, దీన్ని 50శాతం సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాగా.. రైతులు 80శాతం సబ్సిడీతో డ్రోన్లు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.


డ్రోన్లతో పిచికారీ

- డ్రోన్ల విషయమై జిల్లా వ్యవసాయాధికారి కోరాడ త్రినాథస్వామి వద్ద ప్రస్తావించగా సెర్ప్ ఆధ్వర్యంలో ఇప్పటికే నమో డ్రోన్ దీదీ పథకం కింద ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి అవసరమయ్యే పైలెట్ల శిక్షణకు 15 రోజులకుగాను రూ.75వేలు ఖర్చవుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రాథమికంగా నలుగురు శిక్షణ పొందారని తెలిపారు.


ఆకట్టుకున్న వేషధారణలు

రజతోత్సవ వైభవం

- శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య వేడుకలు
- ఆకట్టుకున్న శోభాయాత్ర
- అలరించిన జానపద కళారూపాలు

6లో

రజతోత్సవ వైభవం

- శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య వేడుకలు
- ఆకట్టుకున్న శోభాయాత్ర ● అలరించిన జానపద కళారూపాలు


వాలి, సుగ్రీవుల వీధి నాటకంలో..

శ్రీకాకుళం కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం రంగస్థలం కళాకారుల సమాఖ్య రజతోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం నగరంలో శోభాయాత్ర నిర్వహించారు. పెద్ద బజారు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి బాపూజీ కళామందిర్ వరకు ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన జానపద కళారూపాలు ఆకట్టుకున్నాయి. కొర్లాపు మల్లేసు నాదస్వరం, సానివాడకు చెందిన గొర్లె పార్వతి బృందం ఎరుకుల పాట, పెంట నాగేశ్వరరావు, దంతరాజుల వాలి, సుగ్రీవుల వేషధారణ మెప్పించాయి. ఇప్పిలికి చెందిన జోగిపాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ బృందంతో డప్పు వాయిద్యం, కాగితాపల్లి తవిటినాయుడు బృందం కోలాటం, గుండువల్లిపేటకు చెందిన ఆవల జగన్నాథం బృందం చెంచు భాగవతాన్ని ప్రదర్శించారు. చీపురుపల్లికి చెందిన కె.జగన్నాథం బృందం ఆధ్వర్యంలో తూర్పు భాగవతం, కొత్తూరుకు చెందిన సవర కువ్వారి, సవర మత్స్యయ్య బృందం గిరిజన నృత్యాలు, పకీరు, రౌతు తవిటయ్య బృందం పగటి వేషాలు ఆకట్టుకున్నాయి. నులక సింహాచలం బృందం జముకుల పాట అలరించింది. ఈ కార్యక్రమంలో రంగస్థలం కళాకారుల సమాఖ్య ప్రతినిధులు ఎల్.రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, రామచంద్ర దేవ్, ఇంజిరాపు రమణ, పన్నాల నరసింహమూర్తి, కలగ గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


చెంచుల ప్రదర్శన


థింసా నృత్యం


తూర్పు భాగవతం ప్రదర్శన


తప్పెటగుళ్లు

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలిగించొద్దు

- జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

నందిగాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శనివారం నందిగాం వినాయక, పెద్ద తామరాపల్లి అన్నపూర్ణ రైస్ మిల్లులతో పాటు పెద్ద తామరాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ట్రక్ షీట్ విడుదలై మిల్లుకు చేరిన ధాన్యాన్ని సకాలంలో అన్‌లోడ్ చేయాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ధాన్యం కొనుగోలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్ర మంలో పలాస ఆర్డీవో జి.వెంకటేష్, తహ సీల్దార్ పి.సోమేశ్వరరావు, వ్యవసాయాధికారి పి.శ్రీకాంత్‌వర్మ, డీటీ ఆర్.రామారావు, సీఎస్‌డీటీ అనిల్‌కుమార్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.


నందిగాంలో మిల్లును పరిశీలిస్తున్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్


మహిళా విభాగంలో విజేతలతో నిర్వాహకులు

అంతర్ కళాశాలల క్రీడాకారుల ఎంపిక

పలాస, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): అంతర్ కళాశాలల ఖోఖో క్రీడాకారుల ఎంపిక శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. డా.బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అంతర్ కళాశాలల పురుషులు, మహిళల విభాగాల్లో ఈ ఎంపికలు నిర్వహించారు. మహిళా విభాగంలో కాశీబుగ్గ ఎస్‌బీ ఎస్‌వైఎం విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని పొందారు. ద్వితీయ స్థానాన్ని రాజాం, తృతీయ స్థానాన్ని అంబేడ్కర్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థినులు సాధించారు. పురుషుల విభాగంలో శ్రీకాకుళం, పలాస, బారువా డిగ్రీ కళాశాలల విద్యార్థులు వరుసగా మొదటి మూడు బహుమతులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి, యూనివర్శిటీ డీన్ (స్పోర్ట్స్) డాక్టర్ పి.రవికుమార్, స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.భాస్కరరావు బహుమతులు, సర్టిఫికేట్లు అందించారు. కార్యక్రమంలో పీడీ పి.మధు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొమ్ము బొమ్మ @ పర్లాకిమిడి


ఆకట్టుకునే బొమ్మ

- విభిన్న రూపాల్లో ఆకట్టుకునే బొమ్మలు ● కళాకారుల ప్రతిభకు రూపాలు
- ప్రస్తుతం తగ్గుతున్న తయారీదారులు ● ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు

పలాస రూరల్/పర్లాకిమిడి/టెక్కలి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి)

బొబ్బిలి పేరు చెబితే వీణ గుర్తుకు వస్తుంది. కొండపల్లి పేరు చెబితే కొయ్య బొమ్మ మదిలో మెదులుతుంది. ఈ కోవలోకే వస్తుంది పర్లాకిమిడి కొమ్ము బొమ్మ. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాలోని పర్లాకిమిడి ప్రాంతం... రాజరికం, కళలు, నాటకాలతో పాటు కొమ్ముబొమ్మలకు ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. జంతువుల కొమ్ములతో తయారు చేసే వివిధ రకాల బొమ్మలు అబ్బురపరుస్తుంటాయి. కళాకారుల నైపుణ్యానికి అద్దం పడుతుంటాయి. వందల ఏళ్లుగా ఈ ప్రాంతం కొమ్ముబొమ్మలకు పేరొందింది. ఒడిశాలో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా ఈ కొమ్ముబొమ్మల స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. గేదెలు, ఆవులు, ఎద్లు, మేకలు, గొర్రెలు రకాల జంతువులు చనిపోయిన తరువాత వాటి కొమ్ములను సేకరించి సన్నటి మంటలో కాల్చి కావాల్సిన రూపానికి అవసరమైనట్లు శిల్పి మలుచుకుంటాడు. చిన్నపాటి ఉలి, బాడిద, రంపము, ఆకురాయి, పాలిష్ పేపర్, గమ్ము, డ్రిల్లింగ్ పరికరాలు తదితర సా మగ్రి వినియోగించి వీటిని తయారు చేస్తారు. బొమ్మ సైజును బట్టి ధరలు ఉంటాయి.


కొమ్ము బొమ్మలు

ఎంతో చరిత్ర...

తూర్పు గాంగుల వంశానికి చెందిన వారు 14వ శతాబ్దం చివరిలో పర్లాకిమిడి ప్రాంతానికి వచ్చి గజపతిరాజులుగా పాలించారు. వీరి సమయంలో ఇక్కడ కొమ్ము బొమ్మల కళ మొదలైందని చెబుతారు. ముఖ్యంగా కృష్ణచంద్ర మహారాజా సమయంలో ఈ కళకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇక్కడి బొమ్మలకు దేశ విదేశాల్లో ఆదరణ లభించింది. మహరణలు అనే వంశస్థులద దీన్ని వృత్తిగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ కొమ్ములను హైదరాబాద్ ప్రాంతం నుంచి తీసుకొస్తుంటామని కళాకారులు చెబుతున్నారు. ఈ బొమ్మలను విదేశీయులు అధికంగా కొనుగోలు చేస్తుంటారు. ఉన్నతాధికారులకు వీటితో తయారు చేసిన వస్తువులను బహుమతులుగా ఇస్తుంటారు. పెళ్లిళ్లు.. ఇతర వేడుకల్లోనూ కానుకలుగానూ ఇస్తుంటారు. కేవలం చేతితో తయారు చేసే ఈ బొమ్మలను వందల సంఖ్యలో మహరణలు రూపొందించేవారు. ఇప్పటి కళాకారుల కుటుంబాలు వీటిపై అంతగా ఆసక్తి చూపకపోవడడం... కొమ్ము ధరలు పెరగడం, ఆశించిన స్థాయిలో లాభాలు రాకపోతుండడంతో వీటిని తయారు చేసే వారి సంఖ్య తగ్గిపోతోంది. ప్రస్తుతం వీటిని తయారు చేసే వారు 15 మంది వరకూ మాత్రమే ఉండడం విశేషం.


లేడిని వేటాడుతున్న పులి బొమ్మ

విభిన్న ఆకృతులు..

పక్షులు, పడవలు, జగన్నాథుడు, కృష్ణుడు, రొయ్యలు, పెన్, మొబైల్ స్టాండ్లు, దువ్వెనలు, యుద్ధకళలు, చిన్నారిని ఎత్తుకునే తల్లి, కటారులు, లేడిని వేటాడే పులి, గజేంద్ర మోక్షం... ఇలా విభిన్నమైన బొమ్మలు వీరి చేతిలో రూపుదిద్దుకుంటున్నాయి. ముసలి వారు వినియోగించే చేతికర్రలు, యుద్ధ బూరలు వంటి వివిధ ఆకృతులను తయారు చేస్తుంటారు. ఇవి ఎక్కువ కాలం మన్నుతాయని కళాకారులు చెబుతున్నారు. మొదటగా తమ పూర్వీకులు కొమ్ముతో దువ్వెనలను తయారు చేసేవారని.. అనంతర కాలంలో వివిధ ఆకృతులను తయారు చేసి అమ్మకాలు మొదలు పెట్టారని కళాకారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో వీటి తయారీ ఉండకపోవచ్చునని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏర్పాటు చేసే వివిధ ప్రదర్శనల్లో తమ బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం, ఇతర సంస్థలు వీటికి ప్రాచుర్యం కల్పించి... రాయితీలు అందజేసి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఈ కళను కాపాడుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో కళాకారుల జీవనోపాధికీ భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


కొమ్ముబొమ్మల తయారీలో నిమగ్నమైన కళాకారుడు

వరి కోతలు ఎలా?

- వర్షాలతో రైతుల ఇబ్బందులు ● నేల రాలుతున్న ధాన్యం ● అందుబాటులో లేని యంత్రాలు ● వేధిస్తున్న కూలీల సమస్య


యంత్రంతో వరి పంటను కోస్తున్న దృశ్యం


యంత్రంతో నూర్పుస్తున్న దృశ్యం

మెళియాపుట్టి/పాతపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి)

- మెళియాపుట్టి మండలం జలగలింగుపురం గ్రామానికి చెందిన కొంచాడ శంకరరావు... బందపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగుచేశారు. పంట చేతికి వచ్చిన సమయంలో వరి కోతలు చేద్దామంటే కూలీలు లేరు. యంత్రాలైనా పెడదామంటే.. అవీ దొరకడం లేదు. మళ్లీ శనివారం నుంచి మబ్బులు మొదలవడంతో ఆందోళన చెందుతున్నాడు. కౌలు ఏలా తీర్చాలో తెలియడం లేదని తల్లడిల్లుతున్నాడు.
- మెళియాపుట్టి మండలం కుడ్డబ గ్రామానికి చెందిన మోహనరావు కోసిన వరి చేను ఇటీవల వర్షాలకు తడిసిపోయింది. మరో రెండు ఎకరాలు కోత చేయవలసి ఉంది. ఇటీవల తుఫాన్ గాలులకు చేను పడిపోయింది. కోతలకు కూలీలు దొరకడం లేదు. ధాన్యం రాలిపోతుండడంతో ఆందోళన చెందుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నూర్పులు, కోతల కోసం అన్నదాత అష్టకష్టాలు పడుతున్నారు. మరోవైపు శనివారం నుంచి తుఫాన్ హెచ్చరికలు రావడంతో రైతులు భీతిల్లుతున్నారు. జిల్లాలో 4.39 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు 40 శాతం మాత్రమే వరి కోతలు పూర్తయినట్టు తెలుస్తోంది.

యంత్రాలు లేక ఇబ్బందులు..

పాతపట్నం మండలం సీది, తామర, తీమర, కొరసవాడ, తెంబూరు, గంగువాడ ఏఎస్ కవిటి, చాకిపల్లి, రొంపివలస, రొమదళ గ్రామాలలో కోతలు ముమ్మరమయ్యాయి. కానీ ఇవి భారంగా మారాయి. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు సంఘాల పేరుతో వైసీపీ నాయకులకు మాత్రమే యంత్రాలు ఇచ్చారు. ప్రస్తుతం ఆ యంత్రాలు ఎక్కడ ఉన్నాయో కనిపించడం లేదు. దీంతో రైతులు యంత్రాల కోసం ఎదురు చూడవలసి వస్తోంది. గతంలో రాజమండ్రి ప్రాంతం నుంచి మన జిల్లాకు కోత యంత్రాలు వచ్చేవి. ఈ ఏడాది గోదావరి జిల్లాల్లో ఇప్పుడే కోతలు జరుగుతున్నాయి. దీంతో యంత్రాలు రావడం లేదు. ఇది రైతులకు ఇబ్బందిగా మారింది. గతంలో వరి కోతలుకు కూలీలు అధికంగా వచ్చేవారు. ప్రస్తుతం అత్యధిక శాతం భవన నిర్మాణ పనులకు వెళ్లిపోతున్నారు. దీంతో కూలీల కొరత తలెత్తింది. గత ఏడాది గంటకు వరి కోత యంత్రానికి రూ.2,500 చెల్లించగా... ఈ ఏడాది రూ.3వేల నుంచి రూ.3,500 వరకు వసూలు చేస్తున్నారు. ఇది కూడా రైతులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఎకరాకు సుమారు రూ.4,500 వరకూ ఖర్చయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పశువుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. పశువుల సాయంతో నూర్పులకు రైతాంగం ముందుకు రాని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో యంత్రాలకు డిమాండ్. అందుకే ఏటా అద్దెలు పెంచుకుంటూపోతున్నారు.

భయపెడుతున్న మేఘాలు..

శనివారం మధ్యాహ్నం నుంచి మేఘాలు కమ్ముకుంటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 8,9 తేదీల్లో వర్షాలు పడతాయనే వాతావరణ హెచ్చరికలతో హడలిపోతున్నారు. మొన్నటి వర్షాలతో అధిక శాతం పంట దెబ్బతింది. మిగిలిన కాస్తయినా ఇంటికి చేరుద్దామంటే మళ్లీ వర్షం పడుతుందనే వార్తలు కలవర పెడుతున్నాయి.

భయమేస్తోంది..

పంట చేతికి వచ్చిన సమయంలో తుఫాన్లు రావడంతో భయం కలుగుతోంది. ధాన్యం మిల్లులకు ఇచ్చిన వెంటనే డబ్బులు పడుతున్నా... వాతావరణ మార్పుల వల్ల కోతలు చేయలేని పరిస్థితి ఉంది.

-నక్క సంజీవరావు, జలగలింగుపురం, మెళియాపుట్టి మండలం

ప్రభుత్వం ఆదుకోవాలి..

రైతాంగానికి సాగుభారం తగ్గేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఉపాధి వేతనదారులను వ్యవసాయ పనులలో భాగస్వామ్యం చేస్తే బాగుంటుంది. ప్రజాప్రయోజనకరంగా ఉంటుంది.

- పడాల తిరుపతిరావు, రైతు, తామర గ్రామం, పాతపట్నం మండలం

యంత్రాలు అందించాలి..

ఆధునిక వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు సాధారణ రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావాలి. అప్పుడే వ్యవసాయ రంగం జీవం పోసుకుంటుంది.

- పద్దాన జగదీశ్వరరావు, రైతు, తామర గ్రామం, పాతపట్నం మండలం


పోలాకి: ఎస్ఎల్ పురంలో సామూహిక పూజలు


నరసన్నపేట: స్వామివారి దర్శనానికి క్యూలో భక్తులు

వేడుకగా సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

నరసన్నపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు దేవాలయాల్లో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొట్టిపల్లి, హడ్కోకాలనీ, పెద్దపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కలివరపుపేట షిర్డీసాయి మందిరం, ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.


ఇచ్ఛాపురం: శివానందగిరి కొండపై స్వామివారి కల్యాణంలో భక్తులు

● నందిగాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు శనివారం నిర్వహించారు. నందిగాం శివాలయం, ఆంజనేయ మందిరం, సుభద్రాపురం వెంకటేశ్వర ఆలయాల్లో సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు చేసి భక్తిభావాన్ని చాటుకున్నారు.

● పోలాకి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సంతలక్ష్మీపురం గ్రామంలోని ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు ముద్దుబాబు, బాలబాస్కరరావు ఆధ్వర్యంలో ధర్మకర్త సూరపు అప్పారావు మాస్టారు దంపతులతో మండల పూజలు చేయించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. పలువురు గ్రామస్థులు స్వామిని దర్శించుకున్నారు.

● ఇచ్ఛాపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బెల్లుపడ శివానంద గిరికొండపై గల వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యంస్వామి కల్యాణ మహోత్సవం శనివారం వేడుకగా జరిగింది. పండ్ల రసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. బాహుదానదీ తీరాన గల సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో, స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజలు చేశారు.


స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణలో..

అయ్యప్పస్వామి ఆలయంలో..



శ్రీకాకుళం కల్చరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బలగ లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో అర్చకులు దేవర కొండ శంకర్ శర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు నిర్వహించారు. నక్క వీధిలో ఉన్న ఉమాజఠలేశ్వర స్వామి ఆలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వా మికి షష్ఠి మహోత్సవాలు సందర్భంగా సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విశేషాలంకరణ చేపట్టారు.

ఆధునిక సాగు విధానం పాటించండి

సరుబుజ్జిలి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ ఆధారిత జీవనం సాగిస్తున్న రైతులు వ్యవసాయశాఖ అందించే ఆధునిక సాగు విధానాలు పాటించాలని శాస్త్రవేత్తలు చిట్టిబాబు, సంధ్యారాణి రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని వెన్నెలవలస గిరిజన గ్రామంలో ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్సిటీ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన చేపట్టారు. కార్యక్రమంలో అత్తులూరి లావణ్య, బాన్న రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు

ఇచ్ఛాపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. శనివారం ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కళాశాల తదితర చోట్ల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 10న మానవ హక్కుల దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

ఎంటీఎస్ అమలు చేయండి

పొందూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల ఉన్నతికి అహర్నిశలు కష్టపడుతున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీసం మినిమం టైంస్కేల్(ఎంటీఎస్) అమలు చేయాలని లోలుగు కేజీబీవీ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను కోరారు. ఈ అంశాన్ని తాను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. కేజీబీవీ సిబ్బంది ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ-ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే పురస్కరించుకుని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసీటీసీ విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌సీ నుంచి బస్టాండ్ వరకు నినాదాలతో నిరసన ర్యాలీ నిర్వహించి బస్టాండ్ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి అవగాహన కల్పించారు. అనంతరం ఐసీటీసీ కౌన్సిలర్ బి.రాజశేఖర్ టేక్ ద రైట్స్ పాత్ థీమ్‌పై వివరించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు ప్రసాద్, రవి, రాణి, చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో నిషేధం

ఎచ్చెర్ల, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో పేకాటాడిన, మందు, గంజాయి తాగినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వి.సందీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచామన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఎచ్చెర్ల, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఉపాధి నిధులతో సుస్థిర వనరుల సృష్టి సాధ్యమని డ్వామా పీడీ బి.సుధాకరరావు అన్నారు. అల్లినగరంలో శనివారం వ్యక్తిగత తోటల పెంపకం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ఫారం పాండ్, క్యాటిల్ షెడ్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను ఉపాధి నిధులతో కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏపీవో శోభారాణి, ఈసీ నారాయణమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లులు పెండింగ్ ఉంచొద్దు

● ట్రెజరీశాఖ డీడీ రవికుమార్

పొందూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో వివిధ శాఖల బిల్లులు, పనుల బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక ఎస్‌టీవో కేఎస్ఎస్ ప్రసాద్, సిబ్బందిని జిల్లా ట్రెజరీ కార్యాలయం డీడీ సీహెచ్ రవికుమార్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక ట్రెజరీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ప్రతీ పింఛన్‌దారుడు సకాలంలో లైఫ్ సర్టిఫికేట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ సిబ్బంది పి.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, రమణమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీడీ రవికుమార్

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి


మాట్లాడుతున్న వర్సిటీ వీసీ రజిని

గుజరాతీపేట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో మహిళలు ముం దుండి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కేఆర్ రజిని అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు, వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత, పూర్వ విద్యార్థుల కమిటీ ప్రతినిధులు జ్యోతి ఫెడరిక్, గొలివి రామ్మోహన్, వి.పద్మ, పి.సురేఖ, యు.ప్రతిష్ఠ, శ్రీకాకుళం ఫ్యామిలీ లవర్స్ సొసైటీ సభ్యులు కె.చంద్రకళ, టి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో మెలగాలి

ఎచ్చెర్ల, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ అన్నారు. ఇక్కడి క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం వికసిత్ భారత్ క్విజ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ మోహన్‌కృష్ణచౌదరి, ఏవో ముని రామకృష్ణ, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, ఎన్ఎస్ఎస్ పీవో వి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్యాంపస్ డైరెక్టర్ బాలాజీ

ఎస్పీని కలిసిన ఎస్ఐ హరిబాబు

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఇటీవల బదిలీల్లో భాగంగా బారువ పోలీసు స్టేషన్ ఎస్ఐగా నియమితులైన హరిబాబు నాయుడును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీకి ఆయన పూలమొక్కను అందించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విక్టర్ పాల్


విక్టర్ పాల్

ఎచ్చెర్ల, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ప్రిన్సిపాల్‌గా టి.విక్టర్ పాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ విభాగాధిపతిగా పనిచేస్తున్న ఈయన పదోన్నతిపై ఇక్కడ ప్రిన్సిపాల్‌గా నియ మితులయ్యారు. 1991లో అధ్యాపకునిగా చేరిన విక్టర్ పాల్.. సాంకేతిక విద్యాశాఖలో పలు బాధ్యతలు నిర్వర్తించి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ప్రిన్సి పాల్‌గా గోవిందనాయుడు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్టర్ పాల్ మాట్లాడుతూ అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

ముగిసిన వార్షిక క్రీడా పోటీలు

ఒడిశా

పర్లాకిమిడి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వార్షిక క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. శ్రీకృష్ణ చంద్ర గణపతి స్వయం ప్రతిపత్తి కళాశాల మైదానంలో రెండు రోజులుగా లాంగ్‌జంప్, హైజంప్, పరుగు పందెం జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో మామిడి వెంకటరావు చాంపియన్‌గా నిలవగా జూనియర్ విభాగంలో జోసే స్వర్ రైతో చాంపియన్‌గా నిలిచారు. విజేతలకు జిల్లాస్థాయి వార్షిక ఉత్సవాల్లో బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి, జగన్నాథ్ పట్నాయక్, సులతా శుభదర్శిని, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


లాంగ్ జంప్ చేస్తున్న విద్యార్థి

సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

పర్లాకిమిడి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జంగంవీధిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శనివారం షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజలు చేశారు.

వ్యవసాయ యంత్రాల ప్రదర్శన మేళా

పర్లాకిమిడి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గజపతి స్టేడియంలో జిల్లా వ్యవసాయ శాఖ నిర్వహిం చిన వ్యవసాయ యంత్రాల ప్రదర్శన మేళా శనివారంతో ముగిసింది. కలెక్టర్ విజయ్ కుమార్ దాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు జిల్లా స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ మేళా అద్భుతంగా ముగిసిందన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలను ప్రదర్శించడం వాటిని సబ్సిడీ ప్రయోజనాలతో అందించడం ద్వారా రైతు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఉత్తమ పంటలు పండించే రైతులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలతోపాటు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఏవో రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు బలోపేతం చేసేందుకు కృషి

పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యేలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులు, టీచర్ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


పలాస: బాలికల గురుకుల విద్యార్థినుల ప్రదర్శన

ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యం: శంకర్

శ్రీకాకుళం రూరల్/గార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సింగుపురం జడ్పీ హైస్కూల్, శ్రీకాకుళం బాలిక, బాలుర పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నిర్వ హించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గార మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన కార్య క్రమంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో విద్యార్థులే కీలకం: ఎన్ఈఆర్

రణస్థలం/జి.సిగడాం/లావేరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధి లో విద్యార్థులే కీలకమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శని వారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ప్రగతిని అభినందించారు. కార్యక్రమంలో కూట మి నాయకులు ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానూజీనాయుడు, గొర్లె లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు. జి.సిగడాం మండలం డీఆర్ వలసలో మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమా వేశంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పాల్గొన్నారు. ఎంపీడీవో జి.రామకృష్ణ, ఎంఈవో అరసాడ రవి, నాయకులు రవికుమార్, అప్పన్న, రఘురాం, బాలబొమ్మ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. లావేరు జడ్పీ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్యే ఈశ్వరరావు పాల్గొన్నారు. జేఆర్‌పురం సీఐ అవతారం, ఎస్ఐ లక్ష్మణరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి: రవికుమార్

ఆమదాలవలస/పొందూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం సీఐ సత్యనారాయణ, ఎస్ఐ వెంకటేష్ డ్రగ్స్ రహిత మహాసంకల్ప పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మున్సి పల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, ఎంపీడీవో ఆర్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. పొందూరు మండ లం లోలుగు కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొన్నారు. తోలాపి పాఠశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

విద్యారంగంలో నూతన ఒరవడి: ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యా విధానంలో నూతన ఒరవడికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమావేశం శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సీది జడ్పీ హైస్కూల్‌లో పండగ వాతావరణంలో నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఎంపీడీవో పి.చంద్రకుమారి, ఎంఈవోలు ఎ.గోవిందరావు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై బాధ్యత కలిగి ఉండాలి: ఎమ్మెల్యే శిరీష

కాశీబుగ్గ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న వివిధ మార్పుల వల్ల పిల్లల భవిష్యత్ బాగుం డాలంటే తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక బాధ్యత కలిగి ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శని వారం కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టారు. తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్, ఏపీటీ పీసీ చైర్మన్ వజ్జ బాబురావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ రామారావు, ఆర్డీవో వెంక టేష్, ఎంఈవో శ్రీనివాస రావు, హెచ్ఎం చిన్నం నాయుడు పాల్గొన్నారు.


పొందూరు: తోలాపిలో...


ఇచ్ఛాపురం: బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల ప్రదర్శన


ఎచ్చెర్ల: ముద్దాడపేట పాఠశాలలో మ్యూజికల్ చైర్ ఆట


హిరమండలం: ముగ్గు వేస్తున్న కేజీబీవీ విద్యార్థినులు


నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గు వేస్తున్న మహిళలు

పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలి

● ఎస్పీ మహేశ్వరరెడ్డి


పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం అర్బన్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ప్రతీ రోజూ కని పెడుతూ ఉండా లని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. స్థానిక అంధవరపు వరహానరసింహం మున్సిపల్ హైస్కూల్‌లో మెగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బాని సలు కావద్దని, వాటివల్ల కలిగే అనర్థాలను ఈ సంద ర్భంగా వివరించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, తల్లిదండ్రు లకు ఎస్పీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్ వివేకానంద, వైస్ ప్రిన్సిపాల్ రామనాధరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పోలీసుల అదుపులో నిందితులు

● విశాఖలో చికిత్స పొందుతున్న రాము


రాజేష్ ఇంటి వద్ద పోలీస్ పికెట్ (ఇన్‌సెట్‌లో) రాజేష్ (ఫైల్‌ఫొటో)

గార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీకూర్మంలో శుక్రవారం రాత్రి జరిగిన ఉప్పాడ రాజేష్ హత్యకు సంబంధించి ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ ఆర్.జనార్దన రావు శనివారం తెలిపారు. అనుమానితులుగా భావిస్తున్న కొయ్య భాస్కరరావు, కొయ్య రమేష్, కొయ్య లోకేష్, గుజ్జు లక్ష్మణరావు, గుజ్జు రామా రావు, కొయ్య గురయ్యలను విచారణ చేస్తున్నామన్నారు. ఇదే ఘటనలో గాయ పడిన చుక్క రాముకు మెరుగైన చికిత్స అందించేందుకు విశాఖ పంపించి నట్టు ఎస్ఐ తెలిపారు. కాగా హత్యకు గురైన ఉప్పాడ రాజేష్ వరుసకి సోదరుడైన ఉప్పా డ సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ జనార్దనరావు తెలిపారు. కాగా రాజేష్ ఇంటి వద్ద గార పోలీస్‌లు పికెట్ ఏర్పాటు చేశారు.

70మద్యం సీసాలు సీజ్

ఇచ్ఛాపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): వారం రోజుల్లో నిర్వహించిన దాడుల్లో 70మద్యం సీసాలు సీజ్ స్వాధీనం చేసుకుని, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్టు ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గా ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఒడిసా నుంచి ఆంధ్రాలోకి తరలిస్తూ 36 బీర్లు సీసాలు, ఆంధ్రాలో కొను గోలు చేసి బెల్ట్ షాపుల్లో అమ్మేందుకు తరలిస్తూ 34మద్యం సీసాలు సీజ్ చేసినట్టు తెలిపారు. పాత కేసుల్లో పట్టుబడిన 9మందిని మందస తహసీల్దార్ వద్ద బైండో వర్ చేసినట్టు తెలిపారు. ఎంఆర్‌పీకే విక్రయించాలని, అతిక్రమిస్తే 86399 59250, 94403 30385 ఫోన్ నెంబర్లలకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే అక్రమం గా 30 మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి పట్టుబడినట్టు ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం రాత్రి డొంకూరు వద్ద తనిఖీలు చేపడుతుండగా అదే గ్రామానికి చెందిన వాసుపల్లి పీతాంబరం 30 మద్యం సీసాలతో వస్తూ పట్టు బడినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి, అతడిని రిమాండ్‌కు తరలించామన్నారు.

1500 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

మెళియాపుట్టి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏగువబగడ గ్రామం లో శనివారం సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు టెక్కలి ఎక్సైజ్ సీఐ ఎస్కె మీరాసాహెబ్ తెలిపారు. ఈ సంద ర్భంగా 1500 లీటర్ల బెల్ల ఊటలను ధ్వంసం చేసినట్లుచెప్పారు. తయారీదార్లపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

ఎనిమిది మంది బైండోవర్

పలాసరూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రొహిబిషన్, ఎక్సైజ్, పలాస పరిధి లో వివిధ కేసుల్లో అరెస్టయిన 8 మంది నిందితులపై వజ్రపుకొత్తూరు మండల మేజిస్ట్రేట్, తహసీల్దార్ మురళీకృష్ణ ఎదుట హాజరుపర్చి బైండో వర్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.మల్లికార్జునరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైండో వర్‌ను అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా విధిస్తామన్నారు. మద్యం అక్రమంగా విక్రయించడం మానుకో వాలని హెచ్చరించారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే బగ్గు


తిరుమలలో స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే బగు రమణమూర్తి

నరసన్నపేట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి తన జన్మదినం సందర్భంగా శనివారం తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. నియోజవర్గ ప్ర జలు ఏ ఆశయంతో తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించారో ఆ దిశగా శ్రీవారి ఆశీస్సులతో పనిచేస్తానని ఆయన తెలిపారు. తన జన్మదినం సందర్భంగా వివిధ మార్గాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే బగ్గు జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి రమణమూర్తి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నేతలు

నరసన్నపేట/జలుమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి జన్మదిన వేడుకలు నరసన్నపేట, జలుమూరు మండల టీడీపీ కార్యా యాల్లో శనివారం నేతలు, కార్యకర్తల ఆనందోత్సాల నడుమ నిర్వహించారు. నేతలు బర్త్‌డే కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సదాశివుని రాంబాబు, గొద్దు చిట్టిబాబు, బెవర రాము, నేతింటి విశ్వేశ్వరరావు, కింజరాపు రామారావు, సాసుపల్లి కృష్ణబాబు, పట్టణ షణ్ముఖరావు, తాళాబత్తుల గోవిందరావు, ముద్దాడ బాల భూపాల నాయుడు, కింజరాపు చిన్నవాడు, పట్నాల నాగేశ్వర రావు, బోయిన ఆనందరావు, కొరడా ఆనందరావు, తంగుడు నాగేశ్వర రావు, యాళ్ల అసిరినాయుడు, జలుమూరు నేతలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం


దువ్వాడ వెంకటకుమార్ చౌదరిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని నగరంపల్లి హైస్కూల్ హెచ్ఎం సూర్యనారాయణ అన్నా రు. మెగా పేరెంట్, ఉపాధ్యాయుల సమావేశం శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న మాజీ సర్పంచ్ దువ్వాడ వెంకట కుమార్ చౌదరిని సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్య క్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీపతి, సర్పంచ్ డి.మధుకేశర రావు, మాజీ సర్పంచ్ దువ్వాడ జయరాం చౌదరి, టీడీపీ నాయకులు చక్రవర్తి, అప్పారావు, సీపీఎం నాయకులు బి.ఆనందరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

కోటబొమ్మాళి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కోటబొమ్మాళిలో శనివారం గంజాయి, నల్ల మందును కనిపెట్టేందుకు డాగ్ స్క్వాడ్ సాయంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. అన్ని వ్యాపార సంస్థలు, వాహనా లను తనిఖీ చేశారు.

మంత్రిని కలిసిన డీఎస్పీ



కోటబొమ్మాళి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడును టెక్కలి డీఎస్పీ డీఎస్ ఆర్‌వీఎస్ఎన్ఆర్ మూర్తి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నిమ్మాడలోని మంత్రి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి వివిధ అంశాలపై చర్చిం చారు. అలాగే మంత్రి అచ్చెన్నాయుడు ప్రజా దర్బార్ నిర్వ హించి కార్యకర్తలు, నేతల నుంచి వినతులు స్వీకరించారు.

వ్యవసాయ పరిశోధన సలహా మండలి సభ్యుడిగా 'కోత'

సంతబొమ్మాళి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం 54వ వ్యవసాయ పరిశోధన, సలహా మండలి సభ్యుడిగా కోటపాడుకు చెందిన అభ్యుదయ రైతు కోత మధుసూదన రావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం గుంటూరు నుంచి నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: శిరీష

హరిపురం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యక ర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుడార్సింగి పంచాయతీ పాతకోట గ్రామంలో శుక్రవారం జరిగిన వివాదంలో వైసీపీ వర్గీయుల దాడిలో గాయపడిన టీడీపీ నేతలను శనివారం హరిపురం ఆసుపత్రిలో పరామ ర్శించారు. టీడీపీ డిజిటల్ అసిస్టెంట్ భగవాన్ బిస్వాల్, బుయ్య, తుమ్మనాథంతో పాటు మరో నలుగురు మహిళ లను పరామర్శించి ఘటన తీరును అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దాడులు పున రావృతమైతే సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం పోలీసులతో మాట్లాడి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిం చాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీకే నాయుడు, బావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్ర య్య, ఎం.నవీన్, పి.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిరీష

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

హరిపురం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): యువత సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. హరిపురంలో పవనపుత్ర సేవాసంస్థ ఆరు వార్షి కోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెడుమార్గాలకు పోకుండా సేవా కార్యక్ర మాల్లో పాల్గొంటున్న సంస్థ ప్రతినిధులను అభినం దించా రు. పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమం లో డా.కృష్ణమూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పాపారావు, వై.కిశోర్ కుమార్, భాస్కరరావు, బాలరాజు, పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమావేశం

● ప్రొటోకాల్ పాటించడం లేదంటూ అధికారుల నిలదీత

● సమావేశం నుంచి సభ్యుల వాకౌట్

పాతపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదంటూ పలువురుసభ్యులు ఆగ్ర హం వ్యక్తంచేసి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ పని తీరుపై సభ్యులు అధికారులను నిలదీశారు. అక్టోబరులో ధాన్యం కోతలు ప్రారంభమయ్యాయని, నవంబరులో పొలాల్లోనే ధాన్యం విక్రయాలు జరిగితే డిసెంబరులో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం ఏమిటని పలు వురు సభ్యులు ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్కగింజ అయినా కొనుగోలు చేశారా అని ఎంపీటీసీ కొండాల యరకయ్య, సర్పంచ్‌లు యేనుగుతల సూర్యం, మిరయాబిల్లి అప్పలనాయుడు తదితరులు అధికా రులను నిలదీశారు. ధాన్యం మద్దతు ధర విషయమై రైతుల కు తెలియడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు లేక వర్షాలు కురిస్తే నష్టపోతామనే ఆవేదనతో రైతులు దళారులకు విక్రయిస్తున్నారన్నారు. దీనిపై కొనుగోలు వివరాలు తెలిపేం దుకు అధికారులు ప్రయత్నించగా.. ఇంతవరకు ఎన్ని బస్తా ల ధాన్యం కొనుగోలు చేశారో చెప్పాలంటూ సభ్యులు ప్రశ్నిం చారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు కనీస గుర్తింపు ఇవ్వడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వా నించడం లేదని పేర్కొంటూ పలువురు సభ్యులు వాకౌట్ చేశారు. ప్రొటోకాల్ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని వారు స్పష్టంచేశారు. సమావే శంలో ఎంపీడీవో పి.చంద్ర కుమారి, అధికారులు, సభ్యు లు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సభ్యత్వ నమోదు ముమ్మరం చేయండి

పలాసరూరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు ముమ్మరం చేసేందుకు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణకుమార్ అన్నారు. గురుదాసుపురంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో వెనుక బడి ఉన్న ప్రాంతాల్లో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులపై హర్షం

మెళియాపుట్టి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ కార్పొరేషన్‌కు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయింపు పై బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యుడు జేజే ఎస్ ప్రతాప్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రూ.270 కోట్లు మంజూరు చేశారని, కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చేం దుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ ఆయనకు రుణపడి ఉంటామన్నారు. ఔత్సా హిక బ్రాహ్మణ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చేందుకు గరుడ పథకంతోపాటు విద్యార్థు లకు విదేశీ విద్యకు అవకాశం కల్పించాలని కోరారు.

ఎస్ఆర్ రంగనాథన్ విగ్రహావిష్కరణ

పాతపట్నం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథా లయశాస్త్ర పితామహుడు, పద్మశ్రీ ఎస్ఆర్ రంగనాథ న్ విగ్రహాన్ని స్థానిక శాఖాగ్రంథాలయ ఆవరణలో శనివారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం ఆవిష్క రించారు. ఎర్రన్న విద్యాసంకల్పంలో భాగంగా గ్రంథాలయానికి రూ.75వేల విలువచేసే పుస్తకాలు, బీరువాను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తరఫున అందజేశారు. కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజా, డిప్యూటీ లైబ్రేరియన్ వీజీఎస్ శంకరరావు, శాఖా గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.